క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో లక్ష పుష్పార్చన

కొల్లాపూర్ రూరల్: మండలంలోని రామాపురం గ్రామ సమీపంలో గుట్టపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం లక్ష పుష్పార్చన భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ ధర్మకర్త జూపల్లి రవీందర్ దంపతులు, సర్పంచ్ భారతి, ఆయల కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ



తాడూరు: పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు రావడంతో శనివారం బీఆర్‌ఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నుంచి వట్టెం వెంకటాద్రి రిజర్వాయర్ ఆనకట్టపై నిర్వహించనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అభినందన సభ వరకు ర్యాలీగా వెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు యార రమేశ్, అల్లాపూర్ సర్పంచ్ నిరంజన్ ఉన్నారు.

ఆర్థికసాయం

ఉప్పునుంతల: మండలంలోని పెద్దాపూర్‌లో తాళ్ల జంగయ్య ఇటీవల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా శనివారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేలు, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఆయన వెంట నాయకులు సైకిలాబ్, రేణయ్య, యాదయ్య, రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రానికి చెందిన ఉడుత కృష్ణయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. అదే విధంగా జాతీయ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

కాంగ్రెస్‌లో చేరిక



బిజినేపల్లి: మండలంలోని గోరిట గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు శనివారం కాంగ్రెస్ నాయకుడు కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ నాయకులు నియంతలా వ్యవహరించడంతో పార్టీని వీడుతున్నారని దీంతో ఆ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, రాంచంద్రయ్య, బాల నాగయ్య, చిన్నయ్య, బాలయ్య, రాములు, కొండయ్య తదితరులు ఉన్నారు.

పరామర్శ

తెలకపల్లి: మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన మొకురాళ్ల ఊశన్న అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు గ్రామానికి ఊశన్న భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

చలో హైదరాబాద్‌కు తరలిన సీపీఎస్ ఉద్యోగులు



కందనూలు: హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్‌తో టీఎస్ సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు శనివారం జిల్లా కేంద్రం నుంచి సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బీరం అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 2 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు నూతన పెన్షన్ స్కీమ్ విధానంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, అజయ్, నాగేశ్వరావు, నర్సింహా, నిరంజన్, కార్తీక్ కుమార్, మోహన్ సాగర్, వనజ, చేతన ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి వినతి

కల్వకుర్తి: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు శనివారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్థికంగా వెనకబడిన ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ ఏర్పాటు అన్నివిధాలా సహకరిస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ విలేకరులకు తెలిపారు.

‘పాలమూరు’తో సస్యశ్యామలం

- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

కొల్లాపూర్ రూరల్: రెండు, మూడేళ్లలో పాలమూరు ప్రాజెక్ట్ పూర్తైతే పుష్కలంగా సాగునీరు అందుతుందని నియోజకవర్గం సస్యశ్యామలంగా మారుతోందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మండలలోని బోడబండ తండా సమీపంలో ఉన్న పాలమూరు–రంగారెడ్డి అంజనగిరి రిజర్వాయర్ కట్టపై పాలమూరు ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ అనుమతులు రావడంతో రైతులతో కలిసి నిర్వహించిన సంబరాల్లో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలమూరు ప్రాజెక్టు నిర్మాణం పనులకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టినా సీఎం కేసీఆర్ చొరవ వల్ల అడ్డంగులు తొలగాయని పేర్కొన్నారు. ప్రాజెక్టు నుంచి త్వరలో ఒక పంపు ద్వారా మంచి నీటి అవసరాల నిమిత్తం నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన కుడికిల్ల, తదితర గ్రామాలకు ప్రభుత్వం నుంచి పరిహారం అందించామన్నారు. అంతకు ముందు కొల్లాపూర్ నుంచి రైతులతో కలిసి ప్రాజెక్టు వరకు మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోజ్యానాయక్, ఎంపీటీసీ శంకర్ నాయక్, కాటం జంబులయ్య, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



అంజనగిరి రిజర్వాయర్ కట్టపై గిరిజన మహిళా రైతులతో కలిసి సంబరాలు చేసుకుంటున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం..

పెంట్లవెల్లి: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరంగా మారిందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని జటప్రోలు గ్రామానికి చెందిన ఎండీ ముజవార్ పెరాలసిస్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యం ఖర్చుల కోసం సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.2.50 లక్షలు మంజూరుకాగా దీనికి సంబంధించిన ఎల్‌ఓసీని బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్‌కే ఖాజా, బీఆర్‌ఎస్ నాయకులు గోవిందురెడ్డి, కరీంబాషా, ఇమ్రాన్, మైనుద్దీన్ ఉన్నారు.

దేవాలయ అభివృద్ధికి కృషి

వెల్దండ: మండలంలోని సిలోనిబావితండాలో మున్నాసాద్ దేవాలయ అభివృద్ధికి సహకరిస్తామని ఐక్యతా ఫౌండేషన్ సభ్యుడు పంత్‌నాయక్ పేర్కొన్నారు. శనివారం దేవాలయ ఆవరణంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.4 లక్షల నిధులతో సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి సహకారంతో గిరిజన తండాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టాక్యనాయక్, రమేష్‌నాయక్, పంతు, మణిపాల్‌నాయక్, హన్మంత్, బిచ్యా, లచ్చిరాం, సురేష్, రవి, మోత్యా, జయరామ్, శ్రీను, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న పంత్‌నాయక్

వడ్డీతో కలిపి రుణమాఫీ చేయాలి



మాట్లాడుతున్న ఆంజనేయులు

కల్వకుర్తిరూరల్: ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు యాసంగితో కలిపి రూ.లక్ష రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం మండల కమిటీ సమావేశం బాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఆంజనేయులు మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా రుణమాఫీ చేయకపోవడం మూడింతలు వడ్డీ పెరిగిందన్నారు. వడ్డీతో సహా కలిపి రుణమాఫీ చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, వెంకటయ్య, బాలస్వామి, జగన్, పాండు, శేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

మినీ బుక్ బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలి

లింగాల: మినీ బుక్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని బుక్ బ్యాంక్ కన్వీనర్ ఝాన్సీ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మినీ బుక్ బ్యాంక్ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఏకలవ్య మినీ బుక్ బ్యాంక్ విద్యార్థులకు, నిరుద్యోగులకు వరంగా మారిందన్నారు. తాజా సమాచారం అందించే పుస్తకాలను ఏర్పాటు చేయుటకు కృషి చేస్తున్నామని, ఇందుకు దాతలు ముందుకు వస్తే వారి సహకారం తీసుకుంటామని ఆమె అన్నారు. కార్యక్రమంలో కో కన్వీనర్ పోల ప్రవీణ్, సర్పంచ్ కోనేటీ తిర్పతయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కన్వీనర్ ఝాన్సీ

నూతన కార్యవర్గం ఎన్నిక



నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా కేంద్రంలో హోంగార్డ్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా జమ్ములు, వైస్ ప్రెసిడెంట్ రాజ మల్లేష్, సబ్ డివిజన్ ప్రెసిడెంట్ యాదయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో హోంగార్డ్ ఇన్‌చార్జ్ ఆర్ ఐ రాఘవరావు, ఆర్‌ఐ జగన్, ఆర్‌ఎస్‌ఐ గౌస్ పాషా, హెడ్ కానిస్టేబుల్ వెంకట్ నారాయణ, శివాజీ, నరసింహ, ప్రశాంత్, కల్యాణ్‌కుమార్ ఉన్నారు.

హైదరాబాద్‌కు తరలిన ఉపాధ్యాయులు

కొల్లాపూర్ రూరల్: పాత పెన్షన్ సాధన కోసం సీపీఎస్ యూనియన్ నాయకులు కొల్లాపూర్ పట్టణం నుంచి భారీ సంఖ్యలో శనివారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. అంబేడ్కర్ చౌరస్తాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి

కందనూలు: జిల్లా కేంద్రంలోని దేవి ఫంక్షన్ హాల్‌లో ఈనెల 14న ఉదయం 11 గంటలకు టీయూడబ్ల్యూజే ఐజేయూ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు గోలి సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు నాయక్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర కమిటీ నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు.

డిపో మేనేజర్‌కు కృతజ్ఞతలు

కల్వకుర్తిరూరల్: మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి రెండు సంవత్సరాలుగా గ్రామానికి బస్సు సౌకర్యం లేక గ్రామస్తులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొన్ని రోజుల కిందట గ్రామస్తులు డిపో మేనేజర్ శ్రీకాంత్‌కు సమస్యను విన్నవించారు. మేనేజర్ స్పందించి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించారు. దీంతో విద్యార్థులు, గ్రామస్తులు, బీసీ యుజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివకుమార్ మేనేజర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు పుస్తకావిష్కరణ

చారకొండ: అచ్చంపేట పట్టణంలో సత్యలక్ష్మి ఫంక్షన్‌హాల్లో ఆదివారం ఉదయం 10 గంటలకు పుస్తకావిష్కరణ నిర్వహిస్తునట్లు పాలమూరు అధ్యయన వేదిక కల్వకుర్తి కన్వీనర్ చింతపల్లి అశోక్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాకారులు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే ఎర్రసత్యంకు నివాళి



నాగర్‌కర్నూల్ రూరల్: జిల్లా కేంద్రంలో మత్స్య సహకార సంఘం, ముదిరాజ్ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో శనివారం ఎర్రసత్యం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు యాదగిరి, ఆంజనేయులు, మల్లికార్జున్ మాట్లాడుతూ ఎర్ర సత్యం పేదల కోసం ఎంతో శ్రమించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులుతదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే పేదల సంక్షేమం

వెల్దండ: బీజేపీతోనే పేదల సంక్షేమం సాధ్యమని జాతీయ బీసీ మాజీ కమిషన్ సభ్యుడు ఆచారి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బొల్లంపల్లి, బండోనిపల్లి గ్రామాల్లో గడప గడప తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బండోనిపల్లి సర్పంచ్ అంజయ్య, ఎంపీటీసీ చక్రవర్తిగౌడ్, అసెంబ్లీల కన్వీనర్ శేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు విజేందర్‌రెడ్డి, నాయకులు బాలస్వామి, శ్రీనివాసచారి, రామస్వామి, యాదయ్య, విష్ణుగౌడ్ తదితరులు ఉన్నారు.

బిజినేపల్లి: తిమ్మాజీపేట మండలంలోని బుద్ధసముద్రంలో మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండా మణెమ్మ, కొండా నాగేష్‌ల ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శారద, నారాయణ, శివలింగం, రఘు, బాలు, శరత్, ఇంద్రసేనారెడ్డి, శ్రీను, చిన్న రాయుడు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఆర్మీ ఉద్యోగులకు సన్మానం..



అవగాహన కల్పిస్తున్న ఆచారి

బిజినేపల్లి: ఆజాద్ అమృతోత్సవంలో భాగంగా శనివారం మండలంలోని గోరిట గ్రామంలో మిట్టికో నమన్–వీరోంకా వందన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాజిపేటలో రిటైర్డ్ అయిన మొత్తం 52 ఆర్మీ ఉద్యోగులను బీజేపీ కార్యవర్గ సభ్యురాలు కొండా మణెమ్మ, కొండా నాగేష్‌ల ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో పోల్‌దాస్ రాము, ప్రమోద్, నారాయణ, వస్పరి శారద, శరత్, చందు, సత్యనారాయణ, సూరంపల్లి సుధాకర్, ఆనందచారి, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకుల ముందస్తు అరెస్టు



పోలీస్‌స్టేషన్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న బీఎస్పీ నాయకులు

తెలకపల్లి: గ్రూప్–2 పరీక్షలను వాయిదా వేయాలని హైదరాబాద్‌లో సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్న ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. దీంతో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నాకు మండల కేంద్రం బీఎస్పీ నాయకులు తరలివెళ్తుండగా నెహ్రూ చౌరస్తాలో వారిని అడ్డుకొని ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీస్‌స్టేషన్‌లోనే నిరసన వ్యక్తం చేశారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని వారు పేర్కొన్నారు. పోలీసుల అదుపులో మల్లేష్, శ్రీను, శేఖర్, గణేష్, సంపత్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం...

నాగర్‌కర్నూల్‌రూరల్: గ్రూప్–2 అభ్యర్థులకు న్యాయం చేయడం కోసం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ శాంతియుతంగా దీక్ష చేపట్టడం తప్పా అని బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు పృథ్విరాజ్, అంతటి నాగన్న ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బస్టాండ్ నుంచి ప్రభుత్వ ఆస్పత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ కుమార్ గ్రూప్–1 ఘటన మరువక ముందే గ్రూప్–2 అభ్యర్థులను వంచించేందుకు పూనుకుంటుందని ఆరోపించారు. గ్రూప్–2 అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాంచందర్, మహేష్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఆందోళన

కల్వకుర్తిరూరల్: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ హౌస్ అరెస్టును ఖండిస్తూ పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు రమేష్, నియోజవర్గ కోశాధికారి మల్లేష్, శ్రీనివాసులు, శ్రీశైలం, జంగయ్య, హరికృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ హౌస్ అరెస్టును బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ నాగార్జున, వెంకటస్వామి ఖండించారు. శనివారం పట్టణంలో బీఎస్పీ నాయకులు నిరసన తెలిపారు. వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. యోసేఫ్, ఆంజనేయులు, కృష్ణ, సురేష్, శ్రీకాంత్, నాగరాజు, జాకీర్, రాము, మల్లయ్య ఉన్నారు.

తెలకపల్లి: ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను హౌస్‌అరెస్టు చేయడంతో నాగర్‌కర్నూల్ నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి మండల కేంద్రం నుంచి తరలివెళ్లకుండా ముందస్తుగా పోలీసులు బీఎస్పీ నాయకులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో పోలీస్‌స్టేషన్‌లోనే నిరసన వ్యక్తం చేశారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని వారు పేర్కొన్నారు. అరెస్టయిన వారిలో మల్లేష్, శ్రీను, శేఖర్, గణేష్, సంపత్ ఉన్నారు.

వాసవీమాత దేవాలయ సందర్శన



కల్వకుర్తిరూరల్: పెనుగొండ వాసవీమాత దేవాలయాన్ని శనివారం వాసవీ క్లబ్ ఇంటర్ నేషనల్ మాజీ అధ్యక్షుడు నూలి వెంకట రమణ సందర్శించారు. ఈ సందర్భంగా వాసవీ, వనితా క్లబ్ సభ్యులను అభినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారులు ఆంజనేయులు, లక్ష్మి, విజయభాస్కర్, జంగయ్య, ఉదయ్ కుమార్, రవీందర్ తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి



వెల్దండ: మండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం ప్రిన్సిపాల్ షకీలాసుల్తానాకు వినతి పత్రం అందజేశారు. వర్షకాలంలో గదుల్లోకి నీరు వస్తుందని దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. సరిపడ మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. గదులు లేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.

మొక్కజొన్నకు ‘కత్తెర’ తెగులు



బల్మూర్: మొక్కజొన్నకు ‘కత్తెర’ తెగులు సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత దశలో మొక్కజొన్న పంటకు కత్తెర తెగుళ్ల సోకి కాండం మొదలుకొని ఆకులను పీల్చుతుండటంతో పంటదెబ్బతింటోంది. వీటి నివారణకు రసాయన మందులు పిచికారి చేసినా ఫలితం లేకుండా పోతోందని రైతులు వాపోయారు. పంటలను పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

ప్రమాదకరంగా రోడ్డు మలుపులు



పెద్దకొత్తపల్లి: మండలంలో వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్ల మలుపులు ప్రమాదకరంగా మారాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. పెద్దకార్పాముల, నాయినోనిపల్లి మైసమ్మ జాతరకు వెళ్లే రహదారి మలుపులతో అవస్థలు పడుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు హెచ్చరిక బోర్డులు, సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని పెద్దకార్పాముల సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ఆంజనేయులు కోరారు.

వరుస పరీక్షలతో నిరుద్యోగులకు ఇబ్బందులు

కందనూలు: జిల్లా కేంద్రంలోని జిల్లా శాఖ గ్రంథాలయం ఎదుట గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలని నిరుద్యోగులతో కలిసి బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఎంపీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ గడ్డం విజయ్ మాట్లాడుతూ ఈ నెల 2వ తేదీ నుంచి 30వ తేదీ వరకు గురుకుల టీచర్స్, పాలిటెక్నిక్, జూనియర్ లెక్చరర్ లాంటి వివిధ రకాల మొత్తం 21 ఎగ్జామ్స్‌లు ఒక్క నెలలోనే ఉన్నాయని గ్రూప్ 2 కోసం నిరుద్యోగులు ఎలా ప్రిపేర్ అవుతారని ప్రశ్నించారు. కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్‌చార్జ్ నరేందర్, బహుజన్ క్రాంతి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిరాల వెంకటయ్య, నిరుద్యోగుల సంఘం జిల్లా నాయకుడు నరేందర్, ఆంజనేయులు, ఇంద్రయ్య, సంధ్య, నూర్జహాన్, లక్ష్మి, మహేష్, రఘు, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న బీఎంపీ నాయకులు

ప్రజలను మభ్యపెట్టేందుకే సంబురాలు

కందనూలు: ప్రజలను మభ్యపెట్టేందుకే బీఆర్‌ఎస్ సంబురాల డ్రామా ఆడుతుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత నాగం జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాగం మాట్లాడారు. మూడేళ్లలో పూర్తి చేసేలా 2016 జనవరిలో ప్రారంభించిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు ఎనిమిదేండ్లు కావొస్తున్నా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. పర్యావరణ అనుమతుల పేరుతో అధికార పార్టీ నేతలు సంబరాలు జరుపుకోవడం ఓట్ల కోసమేనని విమర్శించారు. కాలువలు నిర్మించకుండా ప్రాజెక్టులు పూర్తి చేశామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేయాలంటే, లిఫ్టులు, కాలువలు, టన్నెల్స్, సర్జిపుల్స్, నిర్మాణాలు పూర్తిచేయాలని ఇవేవీ నిర్మించకుండా ప్రాజెక్టు పనులు చివరిదశకు వచ్చాయని చెప్పడం బీఆర్‌ఎస్ నాయకులకే చెల్లిందన్నారు. కాంట్రాక్టర్ల కోసం ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సంబరాలు చేసుకుంటున్నారని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నిర్మిస్తున్న కర్వెన రిజర్వాయర్‌కు జూరాల ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోస్తే ప్రయోజనకారంగా ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు నాగం శశిధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, పీసీసీ సభ్యులు బాలగౌడ్, మండల అధ్యక్షుడు కోటయ్య, మున్సిపాలిటీ అధ్యక్షుడు పాండు, తాడూరు మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, బంగారి పర్వతాలు నాయకులు సుల్తాన్, అహ్మద్, భీముడు, తదితరులు పాల్గొన్నారు.

రేపు జిల్లా సమావేశం

కల్వకుర్తిరూరల్: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 14న టీయూడబ్ల్యూయూజే జిల్లా సమావేశం నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఉంటుందని పేర్కొన్నారు.

తపాలాలో త్రివర్ణ పతాక విక్రయాలు

లింగాల: భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి చేసుకొని 76వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా తపాలా శాఖ ద్వారా త్రివర్ణ పతాకం విక్రయిస్తునట్లు డాక్ సేవక్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీసు ఆవరణలో హర్ ఘర్ తిరంగా 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగానే ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేయాలనే నినాదంతో తపాలా శాఖ ద్వారా రూ.25కే జెండాను విక్రయిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని బ్రాంచి తపాలా శాఖలలో త్రివర్ణ పతాకాలు అమ్మకానికి సిద్ధంగా ఉంచామని వివరించారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో తపాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయజెండాలను ప్రదర్శిస్తున్న పోస్టల్ అధికారులు

కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్: హర్‌ఘర్ తిరంగా 2.0లో భాగంగా పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. శనివారం వనపర్తి పోస్టల్ సూపరింటెండెంట్ వెంకట్‌రెడ్డి విద్యార్థులతో కలిసి అందజేశారు.